REGD. No HNL 18 ESTD. 1930 18-5-1990 శుక్రవారం రు. 1.50 లు

జమీన్ రైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు

సంపుటి: 61 సంచిక 20 స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

చెన్నారెడ్డి అమెరికా యాత్ర

ఆస్తులు కాపాడుకోనా? ఆరోగ్య పరిరక్షణకోసమా?

నెల్లూరు ముఖ్యమంత్రి డా॥ చెన్నా రెడ్డి అమెరికా వెళుతున్నారు. వైరి దెప్పకపోయినా, ఆరోగ్య పరీక్షలకూడా అవసరమని స్పష్టంగా తెలుస్తున్నది. ప్రవాసులు వచ్చి పరిశ్రమలు పెట్టడానికి ప్రోత్సాహం ఇస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారు. లోగడ 1984 లో నాటి ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుకూడా యిలాగేచెప్పి అమెరికా వెళ్ళారు. నాటి దర్శకులు అప్పుడూ వున్నారు, చెప్పుకున్నారు. అయితే ఆయనవలన ఇప్పటివరకు ప్రయోజనంలేదని డా॥ చెన్నా రెడ్డి వైరుధ్యంగా వున్నారు.

పరిపాలనలో చిరకాలం అనుభవం వున్న చెన్నారెడ్డికి పరిశ్రమ మనస్తత్వం కూడా బాగాతెలుసు అందుకే వెంగళరావు వెళ్ళకూడా బుద్ధవిగ్రహంతోపాటు మన మలూ సీట్లలో పక్షాలవిలేకని, కార్యక్రమాలు రద్దుచేసుకొని హైదరాబాద్‌వచ్చారు. అలాగే, ఇప్పుడు కోస్తా ఆంధ్రకు తుపాను

> ### రాజధాని రాజకీయం
> మా ప్రత్యేక విలేఖరి

రాకీడ రాగా, 18 వ తేదీ అమెరికా వెళ్ళాల్సిన ముఖ్యమంత్రి వారంపాటు ప్రయాణం వాయిదావేసి, పర్యటించ మెప్పుపొందారు. పాలనాదక్షతకు సమయస్ఫూర్తి అవసరం ముఖ్యమంత్రి నిర్విరామంగా కార్యక్రమాలలో పాల్గొనడంపట్ల ఆయన భార్య శ్రీమతి సావిత్రి దారా ఆందోళన చెందుతున్నారని తెలిసింది. అది సహజం, వయస్సు. ఓపిక చూడకోకుండా కర్తవ్యం ప్రవర్తిస్తుంటే, భార్య ఆందోళన, అర్థం చేసుకోవచ్చు.

అంతమా ముఖ్యమంత్రి డా॥ చెన్నారెడ్డి అమెరికాయాత్రలోని అంతరార్థం ఏమిటో నిగూఢంగా ఆరాతీస్తే, అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలో ఆయనకు సంబంధించి ఆస్తిపాస్తులున్నాయని వినికిడి. అవి కాపాడుకోవడం, వాటిని సంరక్షిస్తున్న సన్నిహిత బంధువులతో సంప్రదింపులు జరపడంకూడా ఈ పర్యటనలో ఒక ముఖ్యమైన అంశం అంటున్నారు. ఈ ఆస్తులు

—కొరవ 8 వ పేజీలో

మంత్రులే విమర్శలకు దిగితే బాధితులెవరికి చెప్పుకోవాలి?

తుఫాను రాజకీయాలు వినడానికి విచిత్రంగా వుంటాయి. అసలు ఒకప్రక్కన నీళ్ళలో, చలిలో, సముద్రపుఉప్పెనతో, కళ్లెదుట సర్వం కోల్పోయి ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతుంటే, రాజకీయ నాయకులు అప్పుడేకాదా అవకాశవాదం చూపుతున్నారు. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి రాష్ట్ర ఆరోగ్యశాఖ, రోడ్లశాఖకు మంత్రి. అంతే పాలనాధికారం వున్న ఎగ్జిక్యూటివ్ అధిపతి ఆ విషయం విస్మరించి ఆయనే అధికారులను దుయ్యబట్టడం మొదలుపెట్టారు. వీరైనా తప్పులు జరిగితే ఆయనకూడా శాఖాధిపతి మంత్రిగా బాధ్యత వహించాలికాని తానే ముందుగా విమర్శిస్తే ఇక తనకోలికి ఎవరూ రాలేరనే ఒక ఎత్తుగడ కావచ్చు బాలా పౌరజాకు పన్నాగం అని ప్రజలు గ్రహిస్తారు. ప్రతిపక్షాలపాత్ర శ్రీనివాసులురెడ్డి అధికారంలోవుంటూ నిర్వహించడం ఒక వ్యూహమే. ఆయనకుతోడు మహమ్మద్ జానీకూడా అందాలా అన్నారు. గుంటూరు జిల్లాలోపర్యటిస్తూ వీరిద్దరూ తుఫానులో అధికారులు సరిగా పనిచేయడ లేదంటున్నారు. అది మంత్రులు అసమర్థతను, అధికారులపై కంట్రోలు లేకపోవడాన్ని సూచించడంలేదా? మంత్రులే బహిరంగ

> ### తుఫాన్ రాజకీయాలు

పడి యిలా విమర్శిస్తే, ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి? మంత్రుల విమర్శలతో వారి తుల తృప్తిచెందారా?

శ్రీనివాసులురెడ్డి, మహమ్మద్ జానీ ఇటీవలలో ముఖ్యమంత్రి చెన్నారెడ్డిని వ్యతిరేకించిన వారే. ఆ కర్దరూ జంట కవులుగా గుంటూరు జిల్లా పర్యటించడం, తుఫాను రాజకీయ నాటకంలో ఆకర్షణీయ పాత్ర

—కొరవ 8 వ పేజీలో

Rao's Academics Rao's Academics Rao's Academics Rao's Academics Rao's Academics

పల్లె ప్రాంతాల్లో సరైన విద్యావకాశాలులేని Average, Below Average విద్యార్థులతో SSC పరీక్షల్లో 90% ఉత్తీర్ణత, SSC ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మేము సాధించినందుకు గర్విస్తున్నాము.

జవహర్ భారతి కావలి, గూడూరు, చిత్తూరు, వెంకటగిరి డిగ్రీ కళాశాలల్లో ప్రిన్స్‌పాల్‌గా పనిచేసిన విద్యావేత్త

Y. V. Chalapathi Rao గారి ఆధ్వర్యంలో

రెసిడెన్షియల్ కాలేజి & స్కూలు

వెంగళరావునగర్ కావలి, నెల్లూరుజిల్లా ఫోన్: 417

ప్రతి విద్యార్థి జీవితంలో అతిముఖ్యమైన పరీక్షలకు ఉత్తమస్థాయిలో బోధన జరిపి, వారి విజ్ఞాన పరిధిని పెంచాలనే ధ్యేయంతో మా సంస్థలో Intermediate తోపాటు

9, 10 (Pre SSC, SSC,) క్లాసులు ఐతచేశాము.

జూనియర్, సీనియర్ ఇంటరు మరియు 9, 10 క్లాసులకుఅడ్మిషన్లు జరుగుచున్నవి.

హాస్టలు వసతి కలదు. ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం

"S S C పరీక్షలలో 500 మార్కులపైన వచ్చిన విద్యార్థులకు రూ. 3000 చొప్పున, 450 మార్కులు పైన వచ్చిన విద్యార్థులకు రూ. 2000 చొప్పున Scholarships మా సంస్థలో చేరినమొదలు ఇవ్వబడును".

Rao's English Medium Model School నర్సరీనుంచి 5 వ క్లాసువరకు

10 రూ. యం. ఓ. పంపి ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

DIRECTOR.

Rao's Academics Rao's Academics Rao's Academics Rao's Academics Rao's Academics

Rao's Academics Rao's Academics Rao's Academics

Rao's Academics Rao's Academics Rao's Academics

Rao's Academics Rao's Academics Rao's Academics Rao's Academics Rao's Academics

ఒ వైసి, నరేంద్రల బాధలు ఇప్పట్లో తప్పేట్లు లేవు!

రాష్ట్ర రాజధానిలో బి జె పి-మజ్లిస్ పోటీ యుద్ధం ఆరంభమైంది. రామ మందిర్, బ్రిటీషు నవిస్సు, జన్మిర గొడవలతో యీ రాజకీయ వేడెక్కింది. ముస్లింల ప్రయోజనాలని మజ్లిస్ నాయకులు బైరి పరిరక్షించేయగా, మజ్లిస్ విత్రమ బేర ద్రోహంగా బి జె పి చిత్రించింది. చిరకాలంగా రాజధానిలో సాగుతున్న యీ హిందూ-ముస్లిం వైరం భిన్న సమయాలలో పెద్ద మార్పు లేని ఐయటపడుతూ వుంది. ముస్లింల మైనారిటీలుగా సంఘటితపడు తుండగా, ఆ జూటినిచూసి హిందూ రాజ కీయ బి జె పి వారు కూడగట్టుతున్నారు. విశ్వాసరత సమస్యలంలోనే మసీదు-రామ మందిర్ విర్మాణాల ప్రాధాన్యతయిచ్చి, వారికోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి. పరిరక్షించేస్తున్నారు హిందూ-ముస్లిం కలహాలతో నాయకులు రెచ్చగొట్టడం, పేదలు నాశనం కావడం చూస్తూనేవున్నాం.

ఆ తర్వాత "బక్రీద్-అల్లా చేసేనాం," అంటూ పరమైక్యత లాయీ-లాయీ సమావేశాల పెట్టి సిద్ధమౌతారు.

కనుక సమస్యలువస్తే పరిష్కారాల్ని వైజ్ఞానికంగా ఆలోచించాలి. ఎవరి శక్తిని వారు పీటల్లో పరిరక్షించకుండా వుంటే

హైదరాబాదు ముచ్చట్లు

నిగ్రాదవారాదు క్రైస్తవం, పతంపేట పీరా వేశం చూపితేనే మనుషుల ఐతికిపోలారు. శక్తిమందిరినప్పుడు హింస్ప్రవలి, రక్తం చిందుతన్నది అన్నాత్యా అన్నిమతాల్ని మన్నిన ప్రభుత్వాలు, మతాల్ని ప్రోత్సహించి, రెచ్చగొట్టి. ఓట్లకోసం రాజకీయ నాటకాలు ఆడారు. సామాన్యజనానికి యీ గొడవతెలియదు. పూనకంవచ్చినట్లు కొట్టుక చస్తున్నారు. ఐప్పటికైనా కళ్ళు తెరిచి, మన ఆర్థిక, సాంఘిక సమస్యల్ని పరిష్కరించుకోవాలి. మతమూ, దైవమూ వ్యక్తిగతంగానే గ్రహిస్తే మంచిది. ఎవరింట్లో వారు భక్తి ఎలా చూపుకున్నా, బయటికొచ్చినప్పుడు, సోదరులుగా ఒకే చెట్టు పరిధిలో మెలగాలి. మతపరంగా చట్టాలు పాటిస్తే పేచీలు తప్పవు. ఇదిఅసలువిషయం అది అమలు చేయనంత కాలం మనకు మజ్లిస్ ఒవైసి, బి జె పి నరేంద్రల బాధలు తప్పవు!

• • •

జనతాదళ్ పాలిలో తెలుగుదేశం బాదు చేరడం ఆరంభమై ఆగిపోయింది. నేషనల్ ఫ్రంట్ రాజకీయాలవలన యిలా జరిగినట్లున్నది మనరాష్ట్రంలో జనతాదళ్ మొదటి నుండి నపుంసకంగానే సాగుతున్నది. నాయకులేతప్ప జనం లేని జనతాదళ్ యిక్కడ పుంజుకోవడం సాధ్యం కాదేమో! జనతాదళ్‌లోచేరతామని కక్కుర్తి పడేవారుసైతం, ఎందుకైనా అధికారపక్షం వైపువుంటే మంచిదని వెనకుతున్నారు!

లోలోపల కుంపటి రాజు కుంటూనేవుంది

ఈ ఫోజు రావడానికి ముందు ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి తనపార్టీనాయకుడు రాజీవ్‌గాంధీని కలుసుకున్నప్పుడు, దక్షిణాది రాష్ట్ర కాంగ్రెసు ముఖ్యమంత్రుల కలయిక ప్రస్తావనకువచ్చిందట కర్నాటక మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఒకేమాటపై కలుస్తున్నారట. నిజమేనా అనే చర్చ వచ్చిందట. ఈ కలయికలో తప్పలేదుగాని. ఇది రాజీవ్ వ్యతిరేకంగా పరిణమిస్తున్నదా అనేదే సమస్య. ఢిల్లీ కాంగ్రెసు వర్గాంలో ఇదొక చర్చనీయాంశంగావుంది.

రాజీవ్‌గాంధీ. చెన్నారెడ్డి దర్బంలో రాష్ట్ర నిరసన కాంగ్రెసు బాదుల (ముఖ్యమంత్రి వ్యతిరేకవర్గం) గురించి ప్రస్తావన వచ్చిందట. ఆంధ్రప్రదేశ్‌కు వుంటే నేను. లేకుంటే ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రిగా వుండాలని సూచనప్రాయంగా చెన్నారెడ్డి చెప్పినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. విడమరచిచూస్తే దీని అర్థం ఏమిటి: "ముఖ్యమంత్రిగా నన్ను కాదన్నాడు నావాళ్ళ-రా వేడపడి. అవసరమైతే రామారావును బలపరుస్తా"రనుకోవాలా? చెన్నారెడ్డి ఆ మాత్రం తెగించగల సమర్థుడేగాని, వ్యవహారం అందాకా పోకపోవచ్చు కాని కె. ఎస్ రావు, వై. ఎస్. రాజశేఖరరెడ్డి పార్లమెంటు సభ్యులుగా రాజీవ్‌గాంధీ అనుమతిలేకుండా ముఖ్యమంత్రిని అంత ఘాటుగా విమర్శిస్తారా అనేది ప్రశ్న. కాబోయే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అనేరాజా గుసగుసలు వ్యాపించాయంటే లోలోన కుంపటి రాజుకుంటూనే వుంది.

హైదరాబాదులోకూడా ఆ సెంట్రీ స్పీకర్‌వద్ద తరచు చెన్నారెడ్డి వ్యతిరేక వర్గం కనిపించడం అనుకోకుండా జరిగే

—తరువాత 10వ పేజీలో

సాగర్ ఏర్‌కూలర్లు
రెండు సంవత్సరాలు
గ్యారంటీ
శ్రీదేవి ఏజన్సీస్
తాళ్ళూరివారి బ్యాంకు ప్రక్కన
ట్రంకురోడ్డు నెల్లూరు
ఫోన్ : 5994



శ్రీకర్ టి. వి. సర్వీసింగ్ సెంటర్
ట్రంకురోడ్డు :: నెల్లూరు
ఆర్ టి సి. బస్టాండ్‌కు దక్షిణంవైపు
(డా॥ అహల్యారెడ్డి నర్సింగ్ హోమ్ కాంప్లెక్స్)
పనిచేయు వేళలు : ఉ॥ 9 గం. నుండి సా. 7 గం. వరకు
మంగళవారం సెలవు
టి. వి. లు, వి సి. ఆర్ లు ఆధునాతన పద్ధతులలో 3 నెలల సర్వీస్ గ్యారంటీతో రిపేరు చేసి యివ్వబడును.
ప్రొ॥ అల్లాడ దయాకరరెడ్డి
బి ఇ. (ఎలక్ట్రానిక్స్)
ఫోన్ : 2303 పి పి

శ్రీమతి చేవెట్టి వనజాక్షమ్మ మహిళా
జూనియర్ కళాశాల
కోట - నెల్లూరుజిల్లా.
మా కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సునందు ప్రవేశముకోరు విద్యార్థినులు దరఖాస్తుఫారముకై ప్రిన్సిపాలుగారికి రు. 5-00 లు మని యార్డరు చేస్తూ, తగు పోస్టేజిగల స్వంత చిరునామాగల కవరును జతపర్చవలయును

బోధింపబడు గ్రూపులు	మీడియం
1) బయాలజికల్ మరియు ఫిజికల్ సైన్స్	తెలుగు
2) కామర్స్, ఎకనమిక్స్, సివిక్స్	"

హాస్టలు వసతి కలదు.
కరస్పాండెంట్
శ్రీమతి చేవెట్టి వనజాక్షమ్మ మహిళా జూనియర్ కళాశాల
కోట - నెల్లూరుజిల్లా.

దక్షిణాది పెద్దలందర్నీ ఒక్కమండపంక్రింద చేర్చిన ఓబులరెడ్డి కుమార్తె వివాహం

దక్షిణ భారతదేశం పారిశ్రామికవేత్త లంటే మొట్టమొదట గుడువర్సే పేరు తన దిగా చేసుకున్న, పలు దాతృత్వ పారిశ్రామికవేత్త, విద్యా అధినేత శ్రీ పి ఓబుల రెడ్డిగారి తనయ రోహిణి; సుప్రీంకోర్టు న్యాయమూర్తిగావుండిమూడా పెద్ద పత్రికలో తనపేరును సింపుల్‌గా 'ఇ వి రామిరెడ్డి, హైదరాబాదు' అనివేసుకున్న నిగర్వి, జస్టిస్ వెంకట్రామిరెడ్డి కుమారుడు భరత్ వివాహం 8 తేది రాత్రి మద్రాసు విజయశేష్‌మహల్‌లో అత్యంత వైభవంగా జరిగింది.

పారిశ్రామికవేత్తగా ఓబులరెడ్డిగారి ప్రతిష్ట ఆయనవలె బహు పొడుగైనది. ఆయనకంటే పెద్దపెద్ద పరిశ్రమలు పెట్టిన తెలుగువారుండవచ్చుగాని, ఆయనవలె విశిష్టమైన హుందాతనాన్ని సంతరించుకున్నవారు లేరు అరుదు. ఆ వైశిష్ట్యం పెండ్లి మండపంలోనే ప్రస్ఫుటంగా కన్పించింది తమిళనాడు, పాండిచేరి ముఖ్యమంత్రులు, గవర్నర్లు, నేదురుమల్లి జనార్దనరెడ్డి వంటి మంత్రులు, అన్ని పార్టీల నాయకులు, అమెరికా, జపనీస్ కాన్సలేట్ జనరల్‌లు, దౌత్యాధికారులు, హైకోర్టు న్యాయమూర్తులు, సినిమా నటులతో అంత విశాలమైన విజయశేష్‌మహల్ కూడా ఇరుకైపోయినట్లు కన్పించింది పెళ్ళికి ప్రతినిధులనుకోని దక్షిణ భారత పారిశ్రామికవేత్త ఎవరూ మిగలలేదనడం అతిశయోక్తికాదు.

వధూవరులను ఆంధ్ర వేషంలో, బోవతికట్టి పైపంచె వేసుకొని, వాకిట్లోనే నిలబడి వచ్చినవారి దరినీ చిన్న పెద్ద తేడాలేకుండా ఒకేసౌజన్యంతో సాదరంగా ఆహ్వానించారు ఓబులరెడ్డిగారు. పెండ్లి మంటపం అలంకరణకూడా కొందరు సంపన్నులవలె ఎబ్బెట్టుగొల్పే ఆడంబర ప్రదర్శనగా కాకుండా సింపుల్‌గా, ఆకర్షణీయంగాచేశారు. షేక్ చినమౌలానా బృందం నాదస్వరంతో చెవులకు, మంచి భోజనంతో జిహ్వకు కమ్మటివిందు చేశారు.

టొబాకో బన్ను కృష్ణారెడ్డి

8 నంబరు టొబాకో యజమాని మల్లెపువ్వువంటి తెల్లగుడ్డలతో ఎప్పుడూ మడత నలగకుండా తిరిగే బేజు కృష్ణారెడ్డి తనయ యమున బి యస్‌సి. (హోమ్ సైన్సు), ప్రొద్దుటూరు, డాక్టర్ వి. నారాయణ రెడ్డి కుమారుడు శ్రీకాంత్ బి ఇ. పరిణయం మార్చి 18తేది టి. టి. డి. లో జరిగింది.

స్టీరియో సౌండ్స్

అల్లూరు, పురిగిళ్ళ పర్వతాలయ్య కుమారుడు; స్టీరియోసౌండ్స్ పేరట చిన్న అంగడిపెట్టి పెద్దవ్యాపారంచేస్తున్న కుదురైన యువకుడు మహాదేవకుమార్; చెన్నూరు, శ్రీ ఇ. పి నాగభూషణం కుమార్తె శైలజ పెండ్లి మార్చి 16 తేది గూడూరులో జరిగింది.

డాక్టర్ల జంట

నెల్లూరు ట్రెజరీ ఆఫీసులో సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గావున్న శ్రీ చింతం పుల్లయ్య తనయ, తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం లెక్చరరు డాక్టర్ ఇందిర ఎం. ఎస్. సి పిహెచ్‌డి; పి లూరు, కె. భద్రయ్య కుమారుడు డాక్టర్ శేషగిరిరావు, ఎం. డి. (యు ఎస్ ఎ) వివాహం మార్చి 21 తేది నెల్లూరులో జరిగింది.

సీతాపతిరావు

వి ఆర్ కాలేజి ఇంగ్లీషు కాలాధిపతి, ఆంగ్లభాషలో అథారిటీ శ్రీ సీతాపతిరావు కుమార్తె సుచిత్ర ఎంఎస్‌సి, ఎంఫిల్,

పెండ్లిండ్లు

చిత్తూరు, శ్రీ జి వి నరసింహం కుమారుడు వెంకటరత్నం ఎంటెక్, (పిహెచ్‌డి) కళ్యాణం ఏప్రెల్ 9 తేది నెల్లూరులో జరిగింది.

రిటైర్డ్ డి ఇ ఒ

నెల్లూరులో డి ఇ ఒ గా రిటైరైన సత్తెకాలపుమనిషి, అధికారం అన్న లేశమైనా కన్పించని అమాయకుడు శ్రీ ఎం. బాలాజీ సింగ్ కుమార్తె సులోచన బికా; కడప, స్వర్గీయ ఆర్. శివాసింగ్ కుమారుడు బాలాజీ సింగ్, ఎంఎస్‌సి వివాహం ఏప్రెల్ 27 తేది ఒంగోలులో నిరాడంబరంగా జరిగింది.

మైపాడు బల్లయ్య

తెరచినోరు మూతపడకుండా ఎప్పుడూ గలగలమాట్లాడుతుండే, మైపాడు బల్లయ్య అనబడే తిక్కవరపు బలరామరెడ్డిగారి కుమారుడు, తంద్రికి పూర్తి విరుద్ధంగా ఆధునికతను పుణికిపుచ్చుకున్న యువకుడు సీతారాం; హైదరాబాదు శ్రీ వై శివరామరెడ్డి కుమార్తె అనితం వివాహం ఏప్రెల్ 29 తేది హైదరాబాదులో ఆడంబరంగా జరిగింది.

మనబోంట్ల- వస్తామని చయపతి కాలేదు బలరామరెడ్డి రిసెప్షన్ విందు కూడా హైదరాబాదులోనే జరిపించేశారు.

దేగా రామగోపాల్‌రెడ్డి

దేగా సోదరత్రయంలో మధ్యముడు,

—తరువాత 8 వ పేజీలో

విజ్ఞానానికి రాచబాట!!
సైంట్ అరుళప్ప-రెసిడెన్షియల్ స్కూలు
మరియు
యూనివర్సల్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
(Sponsored by NCESS)
సుజాతమ్మ కాలని-దర్గామిట్ట-నెల్లూరు ఫోన్ : 7787)
8, 9, 10 మరియు ఇంటర్-అన్ని సబ్జక్టులకు అనుభవజ్ఞులైన అర్హతగల లెక్చరర్లచే 6-6-1990 నుండి శిక్షణ ప్రారంభమగును.
రండి ! త్వరపడి చేరండి !
M. AROGYAM. M.A., B.Ed.
Correspondent, NCESS

జమీన్‌రైతు

వి.పి. సింగ్ విజ్ఞత

ఆంధ్రరాష్ట్రాన్ని అతలాకుతలంచేసిన తుఫాను విషయంలో ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రవర్తించినతీరు అందరి ప్రశంసలూ అందుకుంటున్నది. దేశ ప్రధానిగా, బాధ్యతకల్గిన ప్రభుత్వాధినేతగా ఆయన చాలా సంయమనంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించడం అభినందనీయం.

ఆంధ్రప్రదేశ్‌కు తుఫానులు కొత్తకాదు. కాని, తుఫాను వచ్చిన ప్రతిసారీ సహాయ కార్యక్రమాల విషయంలో, నిధుల కేటాయింపులో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమధ్య పేచీలు, ఆరోపణలు, విమర్శలు నిందలు, ధిక్కారాలు తలెత్తేవి. నాయకులు బాధితుల గోడును ప్రక్కనపెట్టి, ఒకరిపై ఒకరు కారాలు మిరియాలు నూరుకొనేవారు. రాజకీయ ప్రయోజనాలకోసం రభస సృష్టించేవారు. వి. పి. సింగ్ మాత్రం ఆ వైఖరిని అవలంబించలేదు. తుఫాను తగ్గగానే రాష్ట్ర పర్యటనకు రావడమేకాదు; కేంద్రంనుంచి రావలసిన నిధుల వాటాను వెంటనే విడుదలచేయించారు. అలస్యాన్ని నివారించడానికి, రాష్ట్ర ఫైనాన్సు కార్యదర్శిని తన విమానంలో తనతోటి ఢిల్లీకి తీసుకవెళ్ళి కాగితం చేతిలోపెట్టారు. పైగా, కేంద్ర పరిశీలకబృందం తుఫాను వచ్చిన మూడోరోజు విజయవాడకు చేరేటట్లు ఏర్పాటుచేశారు. వీటన్నింటినీ మించి సహాయకార్యక్రమాలవిషయంలో రాష్ట్ర ప్రభుత్వకృషిని, చిత్తశుద్ధిని మనస్ఫూర్తిగా ప్రశంసించారు.

గతంలో ఇటువంటి సందర్భాలలో నాయకుల ప్రవర్తన ఎట్లున్నదీ చూసిన మనకు, వి. పి. సింగ్ వైఖరి ప్రశంసనీయంగా కన్పడడం వింతేమీకాదు, గాలివాన వెలిసిన వెంటనే కేంద్ర పరిశీలక బృందాలు రాష్ట్రానికి రాని సందర్భాలు ఎన్నోవున్నాయి.

అయితే ఎన్. టి. రామారావు మాత్రం వెనుకటి గుణాన్ని మానలేక రోతపుట్టించే తుఫాను రాజకీయాలను సృష్టిస్తున్నారు. అనవసర నిందలు, ఉన్మాదపూరిత ఆవేశ ప్రసంగాలు, ఆరోపణలతో వాతావరణాన్ని కలుషితంచేయ జూస్తున్నారు ఆపత్సమయంలో, కొంపాగోడు కోల్పోయి, విలపిస్తున్న బాధితులను ఓదార్చి, ఊరట కల్గించవలసిందిపోయి; ఊరూరు తిరుగుతూ రెచ్చగొడుతున్నారు.

తుఫాను బాధితులకు ఇప్పుడు కావలసింది రాజకీయాలు కాదు— సహాయం. ఎవరుచేసినా, ఎట్లాచేసినా వారికనవసరం. ప్రజా సంక్షేమం మౌలిక ఆశయంగా పనిచేయవలసిన ప్రభుత్వాలకు వారినాదుకోవడం ఒక బాధ్యత. కేంద్ర నిధులుకాని, రాష్ట్ర నిధులుకాని ఏ పార్టీ, ఏ నాయకుడి జేబులోని సొత్తుకాదు. ప్రభుత్వం వ్యయం చేసే ప్రతిపైసా ప్రజలదే; ప్రజలు పన్నులుకట్టగా సమకూరినధనమే. దాన్ని ఆపదలోవున్న ప్రజలకోసం ఖర్చుపెట్టడం ఉపకారం చేయడం కాదు, కర్తవ్యం నెరవేర్చుకోవడం. ఏ ప్రభుత్వమైనా సహాయ కార్యక్రమాల అమలులో విఫలమైతే, ప్రతిపక్షంలో వున్న నాయకులు చేయాల్సినపని- ప్రభుత్వాన్ని తిట్టిపోయడంకాదు; ప్రజలను రెచ్చగొట్టడ మసలేకాదు. ఆ కార్యక్రమాలు మరింత మెరుగైనరీతిలో ప్రజలకందేట్లు తమ సహకారాన్ని, సలహాలను అందివ్వడం అవసరం.

ఎన్. టి. రామారావు కానివ్వండి; రాజీవ్‌గాంధీ కానివ్వండి- ఈ ఆపత్సమయంలో రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేయడం గర్హనీయం. ఇప్పటికైనా వారు సంకుచిత మనస్తత్వం విడనాడి, విశాల జాతీయ దృక్పథంతో ఆర్తుల సేవకు కంకణధారులు కావాలి!

ఒక్క గుంటూరుజిల్లాలో మినహా, మిగిలిన కోస్తా జిల్లాలన్నింటిలోనూ అధికారులు తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ఈసారి ప్రాణనష్టం చాలా తగ్గిపోయింది. 680 మంది సోదరులు ఈ జలప్రళయంలో విగతజీవులైనారన్నవార్త బాధాకరమైనదే అయినప్పటికీ 1977 లో ఇదేపరిస్థితులలో జరిగిన ప్రాణనష్టంతో పోల్చిచూసినప్పుడు మనసుకు కొంత ఊరట కల్గుతున్నది.

బంగాళాఖాతం వలెనే పసిఫిక్ మహాసముద్రంలో కూడా తరచు తుపాన్లు చెలరేగుతుంటాయి. కాని ఆ దేశాలలో ఇంతటి ప్రాణనష్టం జరిగినట్లు ఎప్పుడూ వినలేదు. పాశ్చాత్యదేశాలలో తుఫాన్లనుంచి ప్రజలను రక్షించడానికి ఆయాప్రభుత్వాలు చేసిన ఏర్పాట్లను సమగ్రంగా అధ్యయనంచేసి, మన ప్రభుత్వాలూ శాశ్వత ప్రాతిపదికపై చర్యలు చేపట్టగల్గితే. భవిష్యత్‌లో మనం మరింత సమర్థవంతంగా ఈ ప్రకృతి విపత్తుల నెదుర్కోవచ్చు.

జమీన్‌రైతు

17-6-1940

16 పేజీలు అణా

50 ఏళ్ల క్రితం ఈ వారం

గతవారం పోస్టల్ మిస్టేక్

గతవారం 10 తేది సాయంత్రం 4 గంటలే పత్రికలన్నీ పోస్టుకు అందిచ్చాము, కాని శుక్రవారం పంపవలసిన వారం పంపినట్లు సూలూరుపేటవారు మాకు వ్రాసిన కంప్లెయింటువల్లనే మాకు తెలిసినది. యిలా పోస్టల్ మిస్టేకులు విపరీతంగా వున్నవి.

పార్సెల్లు

పార్సెల్లవస్తు విపరీతంగావుంది. అసలు పోస్టాఫీసు కే పోకుండా మధ్యలో జరుగుతున్నవి కొన్ని. పోస్టల్ అధికారులు యీ విషయంలో తగినంత జాగ్రత్త పుచ్చుకోవడం లేదు.

కాఫీ హోటళ్ళు

ట్రంకురోడ్డులో మద్రాసు రైవాబజారు రోడ్డుగ జనసమర్దం ఏర్పడ్డది. అందువల్ల టవున కాకేంద్రీకరింపబడుతున్నది. వ్యాపారము కా ఈ ప్రాంతానికి చేరుతున్నది. కాఫీ హోటళ్ళన్నీ ఇక్కడే వుడుతున్నవి. గిరుతున్నవి. రామకృష్ణ లంచ్‌హోమ్, కోమలవిలాస్, ఆర్యభవన్, ఇవి పాతవి. ఇందులో ఆర్యభవన్ నిద్రవోయింది రెండో మాటు అక్కడే ఈదినం అర్యభవన కృతియున్న కారకేఫ్ అనే పేరుతో మొదలెతుతున్నది అనేక జన్మలెత్తిన చంద్రభవన్ తిరుగా యిక్కడ కూడా పునఃప్రతిష్ఠితమైంది. దానికి పోటీగా వటరాజ లంచ్‌హోమ్ ఒకటి ఏర్పడ్డది. ఇలా దిన దిన పరివర్తమానమౌతుంటే ఇందులో ఒక్కటిగూడా తెలుగువారి హోటల్ లేదు తెలుగువారి పని లేదు. ఆఖరుకు తెలుగువారు హోటల్‌పెట్టుకొనే కారకంగూడా లేదా?

అర్యభవన్ 3 దుకాన్లు చాలా దీసిందంటే అనాదికేమీ నష్టం అంటా కావునిది అమ్మలక్కలంటేగదా పాపం!

నెల్లూరు ముచ్చట్లు

సత్యాగ్రహులు

జిల్లాబోర్డు కాంగ్రెసు సభ్యులు 30 మందిలో ఈనాటికి సత్యాగ్రహపైడిలో చేర్చాలు చేసినవారు- 1. ప్రెసిడెంటు వంగల్లు కోదండరామరెడ్డి (2) పెరుమాళ్ళునాయుడు (3) దువ్వూరు బలరామరెడ్డి (4) మరుపూరు పిచ్చిరెడ్డి (5) శెట్టిపల్లి కోటయ్య (6) ఇరమకంటి బ్రహ్మారెడ్డి (7) చింతంపల్లి లక్ష్మీనరసింహం (8) రావిపాటి మహానంద ఈ ఎనిమిదిమందే కనపడుతున్నారు. ముఖ్యులైన రేబాలదశరథయ్య, వైస్ ప్రెసిడెంటు గణపం ఇబ్బాదివర్గ మున్నా ఇంకా చేయకపోవడంవల్ల తక్కినవారు తప్పుకోవడానికి, వెనకబడడానికి కారణమౌతున్నది.

ఓసభ్యుల్లారా! మీరంతా ఆసలే చేయకుండా వెనకబడ్డారంటే ప్రజలు దుమ్మెత్తిపోస్తారు జాగ్రత్త!

హనుమచ్ఛాస్త్రిగారు

మా సంస్కార కళాశాల ప్రిన్సిపాల్‌గారిని హనుమచ్ఛాస్త్రిగారంటారు. వారు దక్కని పండితులు. కళాశాలను గూర్చిగాని, తమ్ము గూర్చిగాని జమీన్‌రైతులో ఒకటిరెండుమార్లు ఏవో విమర్శలొచ్చింది నిజం. ఈకారణంతో మేము పలకరించినా, మేము నమస్కరించినా, కడిసిన ముఖమంతపు కుక్కమాదిరి పలుక్కుండా బిగుసుకొనిపోతారు.

పత్రికసంస్థల్లో పనిచేసేటప్పుడు నీకుగాని, నాకుగాని, మరొకరికిగాని విమర్శలనేరాన్ని నెత్తినబడకరప్పవు. దానికంతా వులిక్కిపడి ప్రపంచ మానవ సభ్యతను మరచిపోతారా?

ఇకనైనా శాస్త్రిగారు ఈలాంటి విమర్శలను వ్యక్తిపరంగా తీసుకోకుండావుందురని మా విన్నపము.

కావలి మునసబ్

వీరినిగూర్చి చెప్పాలంటే ఎన్నోవున్నవిగాని నాలుగునెలలలో రిటైర్ అయిపోతున్నారు పాపం! ఎందుకు వారినిగూర్చి ఈ చివరిదినాల్లో!

గూడూరు అసిస్టెంటు ఇంజనీయరు

వీరినిగూర్చి విపరీత వదంతులున్నవి. ప్రెసిడెంటుగారి చెవిదాకా వచ్చేవుటని పోని మరోతాలూకనా మార్చిరాదరాదా?

బాలాజీనగర్ బాగుపడేదెప్పుడు

నెల్లూరు టౌనుకు తూర్పుగా, మధ్యతరగతి ప్రజల నివాస కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న బాలాజీనగర్‌లో మునిసిపాలిటీ అశ్రద్ధవల్ల పౌరజీవితం దుర్భరంగా తయారౌతున్నది. మాగాణి పొలాలను పంచాయతి అధికారుల కుమ్మక్కుతో ప్లాట్లు చేసిఅమ్మడంవల్ల, సక్రమమైన రోడ్లు లేక, పద్మవ్యూహం వలె తయారైంది. స్వంతంగా ఇల్లు కట్టుకోలేనివారు, టౌన్ ప్లానింగ్ అనుమతి నిరాకరణతో లోన్లురాక చాలాప్లాట్లు ఖాళీగా పెట్టారు. వాటన్నింటిలో నీళ్ళుచేరి మురుగు గుంటలుగామారి, దోమలకు నిలయాలై పోయాయి, బాలాజీనగర్ దోమలంత సైజువి, ఏ కీకారణ్యంలోనూ కన్పించవనడం నిజం.

చాలా వీధులకు పట్టికూడా లేదు. వీధులుకూడా వంకర టింకరగా. ఇరుకుగా వున్నాయి ఏవీధి ఎక్కడ మొదలౌతుందో, ఎక్కడ అంతమౌతుందో తెలియదు. సగంవీధుల్లో రోడ్డుకిరుప్రక్కలా జనం కట్టవేసివుంటారు. వాటిరొచ్చువల్ల ఆ వీధులలో నడవడానికే ప్రాణం తప్పిపోతుంది. ఇంకొన్ని వీధులలో రిక్షాకూడా పోవడానికి వీలులేకుండా గుడిసెలువేసి, లాగులు పెట్టి ఆక్రమించేస్తున్నారు వీధిదీపాలు చూపుడుకు వుంటాయిగాని, వెలగవు రాత్రిళ్ళు కటిక చీకటి.

పంచాయతి రోజుల్లపుట్టుకుమాలని పాడు పడిపోయిన ఈ మధ్యతరగతి నివాస ప్రాంతాన్ని తక్కించడానికి మునిసిపాలిటీ ఏచర్యా తీసుకోవడం లేదు. ధైర్యంగా పూనుకొని, కౌన్సిలర్ల సహకారంతో మొత్తం ప్రాంతాన్ని సమగ్రంగా అధ్యయనంచేసి పౌరసౌకర్యాల కల్పనకు ఒక మాస్టర్‌ప్లాను తయారుచేసి, దశలవారీగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిపనులు చేప

జమీన్‌వాణి

చేతప్పు బాలాజీనగర్ బాగుపడదు.

నెల్లూరు —ఎం. వి. నరసింహం

నారీనారీ నడుమ మురారి- చెత్తసినిమా కాదు

నారీ నారీ నడుమ మురారి చిత్రం చెత్తగావుందని, బూతులమయంగా వుందని మీ విలేఖరి సమీక్షించడం మాకు బాధకల్గించింది. సినిమాలో సగభాగంవరకు బూతు ఉన్నమాట నిజమేకాని, అది చెత్త చిత్రం మాత్రం కాదు. పాటల చిత్రీకరణ చాలా బాగుంది ఫైటింగ్స్ లేకుండా చక్కగా తీశామ. వినోదకరమైన సినిమాలనుచెత్త వని వ్రాయడంవల్ల అభిప్రాయాలకు అపఖ్యాతి కల్గుతున్నది.

నెల్లూరు —సత్య

వృత్తివిద్య చదివేవారికి ఇన్‌స్టంట్ పరీక్ష పెట్టాలి

మన రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ స్థాయిలో పదేళ్ళ క్రితమే వృత్తి విద్యా

—తరువాయి 7 వ పేజీలో

Apollo English School

Opp. Nippo, Savithri Nagar, Nellore-4

C. B. S. E. Syllabus

Hostel Facilities Available

Transportation Facilities Available

N. A. RAJAN-Correspondent

Wanted Lady Teachers & Ayammas

సులభ వాయిదాలలో లభించును.



KONARK TV

(GRINDIC-WEST GERMANY TECHNOLOGY)

వివాహాది శుభకార్యములకు మావద్ద వీడియో కవరేజ్ కలదు.

వివరములకు Ph: 7405

SOME THING SPECIAL

PINAKINI SUPER MARKET.

TRUNK ROAD, NELLORE.

సర్కార్ పేపర్ మిల్స్ సమ్మె - పరిశ్రమలనెందుకు పాడుబెడ్తారు

సర్కార్ పేపర్ మిల్స్‌లో భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మికులు అశాంతిని రాజేస్తున్నారు. 800 మందికి పైగా పనిచేసే ఈ సంస్థలో దానికి మైనారిటీ యూనియన్‌గా గుర్తింపుకూడా లేదు. 15 మందికి మించి కార్మికుల సభ్యత్వంలేదు. అయినా, కరిచేందు పాలు విరగదీయడానికి ఒక్క పత్రిక చాలదా! ఫ్యాక్టరీలో కార్మికుల మధ్య వివాదాలు రేకెత్తిస్తూ, నెల్లూరు గాంధీబొమ్మ దగ్గర గుడారం వేశారు. కోరికలు కూడా పెద్దవి కావు. బోనస్ అడిగాట. చెక్కు వచ్చాక జైల్లో పెట్టించాల్సిన లోపాలను జనంలోనే అర్పించే యూనియన్ నాయకులు, చెప్పలు వంటి స్వల్ప విషయాలపై రాద్ధాంతం చేస్తున్నారు.

దాని యూనియన్‌కు సంబంధించిన కార్మికులే ఫ్యాక్టరీలో కొంతమంది. వీరత్వం సృష్టించడానికి అతికొద్దిమంది తీసుకోవడానికి లేదని యూనియన్ నేతల ఏ యాజమాన్యమైనా అరాజకాన్నెట్లా సహిస్తుంది?

సర్కార్ పేపర్ మిల్స్ నష్టాలకోనేరు సుక్క పరిశ్రమ. కరెంట్ కోతతో సతమతమౌతున్న ఫ్యాక్టరీ! అయినా దొడ్ల శేషారెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ఫ్యాక్టరీని నడిపిస్తున్నాడు. ఫ్యాక్టరీ మూతపడితే ఆయనకు నష్టం లేదు. కానీ ఎందరో జీవనాధారం కోల్పోతారు. అటువంటిదానికి కార్మికులు మాత్రం సిద్ధంకాలేదు. ఈ జిల్లావారుగా వుండి, ఈ జిల్లాలో భారీ పరిశ్రమ పెట్టి నడుపుతున్నది శేషారెడ్డిగారొక్కరే! అటువంటివారిని ప్రోత్సహిస్తే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం వుంటుంది. చీకాకులు సృష్టించి ఫ్యాక్టరీ మూతవేయిస్తే నష్టపోయేది ఈ జిల్లా ప్రజలు.

కార్మికసంఘాలు కార్మికుల సంక్షేమం కోసం ప్రాకులాడాలికాని, రాజకీయ బలం పెంచుకోవడానికి కార్మికులను పావుల్లాగా వాడుకోవడం, నెల్లూరు వంటి పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో చేయదగిన పనికాదు. పరిశ్రమలు పాడుబడితే కార్మికులు వుండరు, సంఘాలు వుండవు. పంతాలు, పట్టుదలతో ఫ్యాక్టరీల భవిష్యత్ పాడుచేయడం తగదు.

సింహపురి

బిజెపి నాయకులు నెల్లూరితో వ్యవహరించి ఈ స్వల్పవివాదాన్ని స్వల్పంగా వున్నప్పుడే పరిష్కరించడం మంచిది

కళాంజలి పోటీలు

నెల్లూరులో కొత్తగా ప్రారంభమైన సాంస్కృతిక సంస్థ 'కళాంజలి' జూన్ 3, 4 తేదీలలో నాట్యం, సినిమా పాటలు, జానపద గేయాలు, ఏకపాత్రాభినయం వగైరాలలో పోటీలు నిర్వహిస్తున్నది. ఆసక్తికల్గినవారు పి. అనంతరావు, కార్య

—తరువాయి 11వ పేజీలో

సణుగుడు

- ★ మాదాల జానకిరాం మైకు పూనకం
- ★ పోలీసులకు బుద్ధున్న దేరాదా?
- ★ వెంకయ్యనాయుడు అమెరికా యాత్ర

మంత్రులిద్దరూ స్వార్థపరులేనని తేల్చి పారేశాడు మాదాల జానకిరాం. మనిషి మంచివాడేనని మైకు పట్టుకుంటే నేమూనకం వచ్చేస్తుంటుంది జానకిరాంకి. ఆ తదయగిరి నీళ్ళలోనే ఏదో మందు కలిపివుండాలి. అక్కడినుండివచ్చే ఎమ్మెల్యేలకు కొంచెం నోరుజాస్తే! వెంకయ్య నాయుడుగారితో వరస మొదలైంది. రాజమోహనరెడ్డి మరణించడంతో ఆ వారసత్వం నారాయణరెడ్డికి సంక్రమించింది. ఇప్పుడు జానకిరాం ఉదయగిరి ఉనుకు నెత్తుటి పేరుకు పరిమితం కాకుండా నిలబెడుతున్నాడు.

రాజకీయాలలో తిట్లుకవిత్వమో రోగ వ్యసనం. పాత్రికేయులకూ ఆ జబ్బు అంటుకుంటుంది అప్పుడప్పుడు. ఆ దుకోనూ జానకిరాం వంటివారి విషయంలో కంట్రోలు లేనట్లు పనిచేయవు. తిట్లకు మళ్ళీతే అదేదోరకం. వెన్నారెడ్డితో మొదలు పెట్టారు. తిట్టికట్టి ఆలపించిన. వెరైటీకోసం మంత్రులిద్దర్నీ తగులుకున్నారు. అట్లని మంత్రులతో ఆయనకు తగవు వాచ్చిందనుకోవాకండి. ఆ కలహం మైకు వరకే, వేదిక దిగినంత సేపే! హైదరాబాద్‌కు పోతే జానకిరాం కైవు నడిచనంత స్పీడుగా మరే ఎమ్మెల్యే పనులూ కావు. కొందరు ముఖస్తుతితో పనులు చేయించుకుంటారు. మరికొందరు తిట్ల తూణీరం చూపించి, బెదరగొట్టి దక్కపెట్టుకుంటారు.

డోలేంద్ర

రెండోకోవలో అవార్డు విన్నింగ్ ఆర్టిస్ట్ జానకిరాం.

మంత్రులు జిల్లాకార్యేనిధులను తమ డివిజన్‌కు మళ్ళించుక పోతున్నారన్నది జానకిరాం విమర్శ సారాంశం. నాయుడుపేటలో వేరుసెనగ రీసెర్చ్ సెంటర్ నెలకొల్పే ప్రతిపాదన చేసినందుకు జనార్దనరెడ్డిగారిని తప్పుపట్టారు. జనార్దనరెడ్డి జిల్లాకు చేయదగినంత చేయలేదంటే ఒప్పుకోవచ్చు కాని, గూడూరు డివిజన్‌పై పక్షపాతం ప్రదర్శిస్తున్నారనడం, అన్యాయం చేయడమే. నాయుడుపేట జనార్దనరెడ్డి స్వంత ఊరు కాదు; రాజకీయంగా పట్టువున్న టౌన్ కాదు. కాని నాయుడుపేట పరిసరాల్లో వున్నంత ఎక్కువ వేరుసెనగ సాగు జిల్లాలో మరెక్కడాలేదు. సముద్రతీర ప్రాంతంకావడం, ఎక్కువ నేల ఇసుకమయం కావడంతో వరికంటే వేరుసెనగ దానికి ప్రధాన పంట. వేరుసెనగ రీసెర్చ్ కేంద్రమనేది పెడ్తే నాయుడుపేట కంటే తగిందిలేదు. జనార్దనరెడ్డి నరే పక్షపాతం వహి చాననుకొందాం. మరి ఆచిన్న టౌన్‌లో వున్నన్ని డిగ్రీకాలేజీలు నూరెపిల్లలు జిల్లాలో మరెక్కడా లేవేమి? ప్రైవేటు వ్యాపారులు కూడా మంత్రిగారి డివిజన్ అంటే ముద్దొచ్చి పెట్టారా?

ఒక పెద్ద దినపత్రిక విలేఖరి ఒకసారి నీలం సంజీవరెడ్డిని నిలదీశాడట. ''అన్ని ప్రాజెక్టులూ అనంతపూర్‌కే తరలించేస్తున్నారు, శ్రీకాకుళం విశాఖలో పెడు

—తరువాయి 11వ పేజీలో

పద్యాలు - గేయాలు × ×

కుక్కలిజమ్ జిందాబాద్!

-జయంపు కృష్ణ

మా ఊర్లో
కుక్కలబెడద చాలాయెక్కువ
పాతచెప్పులంటే వాటికి మక్కువ
మూతులునాకుతూ తిరుగుతుంటాయ్
తోకలాడిస్తూ మొరగుతూవుంటాయ్.
వీధివీధికి ఒకకుక్క నిక్కుతూ
నేను పెద్దనంటుంది లొంగకక్కుతూ.
ఒకఊరికుక్కకు, ఇంకోవూరికుక్కకు;
ఒకే ఊర్లో
ఒకవీధికుక్కకు మరోవీధికుక్కకు;
ఒకే వీధిలో
ఒకఇంటికుక్కకూ, మరోఇంటికుక్కకూ
పడదు;
కొట్లాడుతాయ్ కాట్లాడుతాయ్.
ఓ రోజున
ఈ కుక్కలన్నీకలిసి పార్టీ పెట్టాయ్
సఖ్యంగావుండాలి; స్నేహంచెయ్యాలని
పాలనాధికారంతో సంస్కరణలుతేవాలని;
వేదికలెక్కాయి; ఉపన్యాసాలుదంచాయ్
'జీవితంలోతియ్యనిది చెట్టాపట్టాలేనోయ్'
అది సూత్రీకరించి, దాన్నే
'కుక్కలిజమ్' అన్నాయ్.
విందుభోజనం ఏర్పాటుచేసుకున్నాయ్
ముందు వివేకమందు సేవించసాగాయ్.
అప్పుడేపుట్టింది ఒక ప్రతిపాదన
అందులో కొన్నిటికి ప్రతివాదం
నాయకత్వ ఎన్నుకోవడంలోనే
కుక్కలకు తిక్కపుట్టింది.
ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కేకలు
బల్లల్నిగుద్దుతున్నాయ్ ఆ మూకలు
విశ్వాసానికి పరియాయాలైన ఈకుక్కలు
అవిశ్వాసతీర్మానానికి
కదుపుతున్నాయ్ రెక్కలు
మందంతా ఒలికిపోయింది ముందర
విందుభోజనం అంతా చిందరవందర.
ఒకదానినొకటి కండలు చీల్చుకున్నాయ్
పిచ్చిగా అరిచి అరిచి, కరిచికరిచి
క్షతగాత్రులుగా పరుగెత్తసాగాయ్.
ఇప్పుడవి
మా ఊర్లోనేకాదు; వాడవాడలా;
దేశమంతా విస్తరించివున్నాయ్
పదవులపిచ్చితో పరుగిడుతున్న
ఈ కుక్కలు
వదిలేస్తే దేశం అవుతుంది
ముక్కలు ముక్కలు

ఏమైపోతావో అమ్మా-భారతి!

-కూరపాటి వెంకటేశ్వర్లు

స్వాతంత్ర్యమా!
నువు అర్ధరాత్రి పర్వావు.
అందుకే
దినదినం
అలముకొంటున్నది
అంధకారం,
నాడు
నీకోసం
తమ సర్వం
అర్పించేస్తే.
నేడు
తమకోసం
నీ సర్వం
దోచేస్తున్నారు,
రంగులుమార్చే పూసరవెల్లులు
రెండునాల్కల విషనాగులు
దొరలవేషంలో దోపిడిగాళ్ళు
ప్రజాసేవ.
నాటకం.వద్దిబాటకం!
ఇపుడు
నీకోసం
త్యాగంచేసే తనయులులేరు,
టక్కుటమారగాళ్ళకే
కోటలు నేడు,
నీ అంగాంగం నరుక్కుతినే
ఈ నిక్కష్ట స్వార్థపరులచేతుల్లో
ఏమైపోతావో
అమ్మా-భారతి!

మా స్కూలు

"రసిక్"

ఆ ఎర్రని భవంతినుండి జాగ్రుకొన్నాను
నా రక్తానికి సరిపడా ఎర్రకణాల్ని;
ఆ తెల్లని భవంతినుండి గ్రోలుకొన్నాను
నా రక్తానికి కావలసిన తెల్లకణాల్ని;
ఆ పచ్చికబయళ్ళలో విహరించి
పీల్చుకొన్నాను
నా బ్రతుక్కు వలసినంత ప్రాణ
వాయువును
ఆ గురుబృందం సన్నిధిలోనేర్చుకొన్నాను
జ్ఞాన సారాంశాన్ని; జీవనసూత్రాలనూ;
. . .
ఇప్పటిలా అప్పటి విద్యాలయాలు
భవంతులపేరుచెప్పి విద్యార్థుల
రక్త పీల్చలేదు;
ఇప్పటిలా అప్పటి విద్యాలయాం
క్రీడాంగణాలు
నానావిధ దుర్గంధభూయిష్టంగా
తయారుకాలేదు;
ఇప్పటిలా అప్పటి గురువులప్పుడు
విద్యార్థుల్ని
ట్యూషన్ పేరుతో దండుకోలేదు
అప్పటిలా ఇప్పుడూ వుండే క్రొత్తమిటా
అప్పుడు అప్పుడే, ఇప్పుడు ఇప్పుడే
అంటావా
కానివ్వండి మరి!
. . .
ఇంతకూ నే చెబుతున్నది మాస్కూలుసంగతి
వకుసగా అరేళ్ళత్పట సాగించాను
విద్యాభ్యాసం
ఆరేళ్ళ లెక్కకుమాత్రమే; అక్షదారేమరి
వి.కోల్స్-అగ్రమెంట్ మెమోరియల్
హైస్కూలూ!
నా ''పిల్. డి'' మొక్కుతున్నది
''ఏబిసి'' దిద్దబెట్టినసీకు;
నా తపనం, నాసమస్తం మ్రొక్కుతున్నది
వన్నొక మనిషిగా తీర్చిదిద్దిన నీకు.

MODERN SCHOOL
English Medium Recognised by Govt. of A P
Saraswathi Nagar, Near A. C. Nagar, NELLORE-2
Phone : 7788
Toddler class to Tiny Tots
Till Ninth for grown ups
Tenth class just next year
Hassles of private study Removed
MODERN SCHOOL ; A School with difference.
Admissions Commenced



మద్రాసు నుండి గ్యాస్ట్రో ఎన్టిరాలజిస్టురాక
డా॥ కె.వి.ఎన్. ప్రసాద్ M.D. (Gen), D M. (Gastro)
జీర్ణకోశము, ప్రేగులు, మరియు లివరు వ్యాధుల స్పెషలిస్టు 20-5-90 తేది ఆదివారం ప్రతినెల మొదటి మరియు మూడవ ఆదివారములలో నెల్లూరు వచ్చెదరు. గ్యాస్ట్రోస్కోపి అనబడు పరీక్ష చేసి కడుపులో పుండు, క్యాన్సరు, వగైరా రోగములు నిర్ధారణ చేసెదరు (ఈ పరీక్షకు ఖాళీ కడుపుతో రావలెను) సంప్రదించుచోటు :
సింధూర నర్సింగ్ హోమ్
దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 2045

వ్యవసాయ మంత్రి కలెక్టరులిద్దరూ హామీనిస్తున్నారు!

రైతునష్టాన్ని ఉపేక్షించడం జరగదు!

నెల్లూరు జిల్లానుకూడా తుఫాను బాధిత ప్రాంతంగా ప్రకటించింది ప్రభుత్వం. ఈ విషయంలో రైతులలో నెలకొనివుంటున్న భయాందోళనలు దీనితో సమసిపోయాయి. కృష్ణ, గుంటూరు జిల్లాలలోని అల్లకల్లోలంతో పోలిస్తే, నెల్లూరు తుఫాను పెట పెట నికుటం లవంగా పన్నెండంతో ఇటు అధికారులు, అటు అనధికారులు కూడా మొదట పట్టించుకోలేదు. సాధారణంగా రావులు, బట్ట కూలిపోవడం వంటి సంఘటనలనుబట్టి తుఫాను నష్టం తీవ్రతను అంచనా వేస్తారు. ఆ దృష్టితో చూసినప్పుడు నెల్లూరులో తుఫాను నష్టం లేదన్లే చెప్పవచ్చును. సముద్రతీరాన్నానుకునున్న పూరిగుడిసెలు కూడా ఈ తుఫానుకు కూలిపోలేదు. రావులుకూడా జిల్లా మొత్తంమ్మీద వాలుగు మాత్రమే తేలాయి.

ఈ విషయంలో కలెక్టరు చాలా ముందు నిర్ణయం తీసుకున్నారు. తుఫాను రాగానే గమిత నష్టపరిహారం సర్వే ప్రారంభించివుంటే కొన్నిలక్షల బస్తాలు కూలివట్లు లాగి లాలపై లెక్కలన్నించేది. ప్రభుత్వమిచ్చే పరిహారంకోసం పేదవాళ్ళు మూర్ఖంగా తమగుడిసెను తామే ఎట్లా కూలగొట్టారో మనకు తెలిసిందే! అయితే ఈసారి వాళ్ల రెండుమూడు రోజుల ఉద్యోగంకోసం ఎదురుచూసి, ఇక లాభంలేదనుకొని రేగిన లాటాకులు తామే కప్పుకున్నారు. పెద్ద ఆలజడికూడాలేదు.

అయితే ఈ తుఫానువల్ల రైతులకు, పంటలకు జరిగిన నష్టం అపారం. అన్ని రకాల పైర్లు ఈ తుఫానుకు దెబ్బతిన్నాయి. నెల్లూరు, కోవూరు డెల్టాలలో ఎన్నివందల ఎకరాల కుప్పలు నీళ్ళలో మునిగిపోయాయో చెప్పలేము. రావట్టం ధరలు మరింతపడతాతో, ఇళ్లలో వడ్లు పోసుకొనే వసతిలేనివారంతా, మునుపటికంటా కయ్యల్లోనే కుప్పలువేసి పెట్టవుంచినారు, నెల్లూరు లగలడంతో వాటివట్లు మొలకలెత్తేట్ల నీళ్ళు నిల్చాయి. అంతమేరా కుప్పల్లోనే మొలకలవస్తే, తక్కినభాగం నెమ్మెక్కి పర్చగించబడిపోతున్నాయి.

అరటితోటల రైతులది హృదయవిదారకమైన పరిస్థితి. పిలకలుకూడా వాలిపోయాయి. తమలపాకుల తోటల పరిస్థితి అంతే! మామిడితోటలలోనూ ఈ ఏడాదికి ఫలింపుపై ఆశ వదులుకోవాల్సిందే!

కలెక్టర్ శ్రీ కె. రాజు 16 తేది రాత్రి విజయవాడనుంచి తిరిగివచ్చారు. అక్కడ ముఖ్యమంత్రి చీఫ్ కమీషనర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరిస్థితిని వివరించి వచ్చారు. రైతులంతాలిగా ఎవరెవరికి ఎక్కడెక్కడ ఏయే పంటలో ఎంత నష్టం జరిగిందనే వివరాలు సేకరిస్తున్నారు. 66 బృందాలను ఈపనికి వినియోగిస్తున్నారట. కనిపారంభానికి వివరాలన్నీ అందుతాయని, రైతులకు సబ్సిడీ రూపంలో నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. అప్పులు, శిస్తుల వసూళ్ళ వాయిదావంటి సౌకర్యాలు కృష్ణ, గుంటూరు జిల్లాలతోపాటుగా మనకూ వర్తింపజేస్తారట. రైతులు దిగులు పడాల్సిన పనిలేదని, ప్రభుత్వపరంగా జరగాల్సినమేరా ప్రతిదీ జరుగుతుందని కలెక్టరే హామీయిస్తున్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ ఎల్. జనార్దనరెడ్డికూడా 16, 17 తేదీలలో తుఫాను తాకిడికి గురైన ప్రాంతాలు పర్యటించారు. ఈ సమయంలో మంత్రిగా తుఫాను ప్రాంతాలలో పర్యటించడం పెద్దసాహసమే. ఏమైనాపోయినా జనం ఆశ్రయం కోసం చుట్టుముట్టే వాతావరణం నెలకొని వుంది; రైతులూ కావలివాళ్లు పెడుతున్నారు వారికి సమాధానం చెప్పగల్గే పరిస్థితిలో ప్రభుత్వంలేదు. అయినా సాహసించి జనార్దనరెడ్డి సూళ్ళూరుపేటనుంచి కావలివరకు పెక్కు గ్రామాలు సందర్శించారు. ప్రభుత్వం తుఫానును జాతీయ విపత్తుగా పరిగణిస్తున్నదని; తక్కిన జిల్లాలలో ఇంతకంటే ఎక్కువ నష్టం జరిగినంతమాత్రాన నెల్లూరును విస్మరించడం జరగదని స్పష్టంగా ప్రకటించారు.

తుఫాను ప్రకటన వెలువడినప్పటి నుంచి గంట గంటకు కలెక్టరును ఫోను ద్వారా సంప్రదిస్తూ ఇక్కడి పరిస్థితులు తెలుసుకొంటూ వచ్చానని తెల్పారాయన. జనార్దనరెడ్డి రాకసందర్భంగా జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో అధికారుల సమావేశం కూడా జరిగింది. ఎమ్మెల్యేలు మున్నగు నాయకులు పాల్గొన్నారు. చేర్మన్ శ్రీ తేగా నారసింహారెడ్డి జిల్లాకు ఒకపక్క తుఫాను తాకిడి తగిలినా, మరొకప్రక్క కరువుమూర్తి అశ్నివుందని, రెండు

—కొరవ 10 వ పేజీలో

కావలి విద్యార్థి హత్య: ఈ దారుణానికి బాధ్యులెవరు?

కావలి ఎన్ ఎస్ యు ఐ టౌన్ కార్యదర్శి మల్లెం ఉదయకుమార్ను, ఎబివిపి విద్యార్థులు హత్యచేశారు. 14 తేది రాత్రి 8 గంటలప్పుడు, విశ్వోదయ కాలేజి హాస్టళ్ల వాకిట్లో, జనసంచారం వున్న సమయంలోనే జరిగింది దారుణ సంఘటన. కావలిలో ఎన్ ఎస్ యు ఐ. ఎ బి వి పి విద్యార్థుల మధ్య చాలా కాలంనుంచి స్పర్థలున్నాయట. 4 తేది రాత్రి జనతాపేట పోస్టాఫీసు ఎదురుగా ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు ఎ బి వి పి కి చెందిన మురళి (33) అనే యువకుణ్ని చంపబోయారట. ఆ దాడిలో తప్పించుకున్న ఉదయకుమార్ కూడా వున్నాడట. దానికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇరు పక్షాలూ అక్కడ చేరాయని, అక్కడ మళ్ళీ ఘర్షణ జరిగి ఎ బి వి పి కార్యకర్తలు వీరిని దాడిచేశారని తెలిసింది. ఈ దాడిలో ఉదయకుమార్తోపాటు, రమణకుమారరెడ్డి అనే మరో యువకుడు కూడా గాయపడ్డాడు; కాని ప్రాణ ప్రమాదంలేదు.

చంపినవారు, చచ్చినవారు ఇద్దరూ యువకులే; విద్యార్థులే. చదువుకోవాల్సిన పిల్లకాయలు దాడులు, హత్యలకు దిగడం చూస్తే యువతరం ఏమైపోతుందోనన్న భయం కల్గుతున్నది. ఈ దాడుడానికి తెరుపార్టీలనాయకుల, పోలీసులబాధ్యత కూడా వుంది. 4 తేద జరిగిన దాడికి సంబంధించి పోలీసులు వెంటనే ముద్దాయిలను అరెస్టుచేసి, చర్యతీసుకొనివుంటే, ఇంతదూరం వచ్చివుండేదికాదని జనాభిప్రాయం. కాని పోలీసులు ఆ కేసుకు సంబంధించి ఏదీపట్టి చుకోలేదట దొంగల దగ్గర మామూళ్ళు దండుకోవడానికితప్ప, ఇంకెందుకూ కొరగాకుండా పోతున్నారు పోలీసులు; అది మనఖర్మ.

ఉభయపార్టీల నాయకులుకూడా విద్యార్థులను మరింత రెచ్చగొట్టాడుతప్ప, ఆరాటాన్ని ఉపశమింపచేయడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు వారికి కావలసింది తమ విద్యార్థిసంఘాల విస్తరణ కవాంపై రాజకీయం చేసే నీచమనస్తత్వం వారిది. ఈ క్రమంలో విద్యార్థుల మనసులెంత కలుషితమైపోయినా, వాతావరణమెంత కుళ్ళిపోయినా వారికి పట్టదు. చచ్చేది తమ కుటుంబసభ్యులు కానంతవరకు, ఎందరు నాశనమైపోయినా వారికి చీమ కుట్టినట్లుండదు వారికి తమ రాజకీయాల కోసం విద్యార్థులను బలిచేయడం కష్టంలేక పోయివుండివుంటే, మొదట దాడిజరగగానే తమపిల్లల్ని మందలించివుండేవారు. శవాలపై పార్టీజెండాలుకప్పి, మహోపన్యాసాలు చేసివుండేవారుకాదు.

★ ★ జిల్లా వార్తలు ★ ★

సైదాపురం చౌకడిపో డీలర్ల సంఘం

సైదాపురం మండలం చౌకడిపో డీలర్లు ఒకసంఘం పెట్టుకున్నారు. అధ్యక్షుడుగా శ్రీ జి. వి. రంగయ్య (సైదాపురం) ఉపాధ్యక్షుడుగా శ్రీ సి. హెచ్. సుబ్బారావు (కలిచేడు) కార్యదర్శిగా శ్రీ వి. నర్సారెడ్డి

—కొరవ 10వ పేజీలో

•• శ్రద్ధాంజలి

మా తండ్రి

సన్నపరెడ్డి సంజీవరెడ్డిగారు



14-5-90 తేది స్వర్గస్థులైనారు.

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

25-5-90 తేది శుక్రవారం-నిలువు

26-5-90 తేది శనివారం-పెద్దకర్మ

కోవూరులో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము

కుమారులు : సన్నపరెడ్డి విజయకుమార్ రెడ్డి, సన్నపరెడ్డి శ్రీధర్ రెడ్డి

కోడళ్ళు : శైలజ, శిరీష

సన్నపరెడ్డి రఘురామిరెడ్డి-సోదరుడు

పొన్నలూరు శారదమ్మ, రవీంద్రరెడ్డి-కూతురు అల్లుడు

నెల్లూరు చుట్టుపక్కల

విశ్లేషకుడు

జనార్దనరెడ్డి

వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 16 తేది ఉదయం జిల్లాకు విచ్చేసి సూళ్ళూరుపేట, గూడూరు ప్రాంతాలు తిరిగి, మధ్యాహ్నం ఉపాహార సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం కావలి, ఉదయగిరి, మర్రిపాడు, నెల్లూరు మండలాలు తిరిగి, 17 తేది ఉదయం కావలి నుండి ఒంగోలు వెళ్ళారు. రాష్ట్రానికి కేసీలార్ వస్తున్నందువల్ల ఆ రాత్రికే మద్రాసు మీదుగా హైదరాబాదు వెళ్ళారు.

రేషన్ కార్డులు—రచ్చ రేగేట్టుంది!

ఒకవర్గం రేషన్ కార్డులో బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమం జిల్లాలో పెద్ద రాజకీయ దుమారం లేపబోతున్నట్లుంది. వివిధ మండలాలలో రెవెన్యూ అధికారులు ఈ విషయమై సర్వే పూర్తిచేశారు. కలెక్టర్‌గారు, సర్వే సమయంలో పేదల కార్డులవల్ల సామరస్యంగా వ్యవహరించారని సూచించారట కానీ, కొందరు ఎమ్మార్వోలు చాలా నిక్కచ్చిగా వ్యవహరించినట్లున్నారు. ప్రతి మండలంలోనూ 30 నుంచి 40 శాతం కార్డులు రద్దయ్యేట్లున్నాయి. పల్లెటూళ్ళలో ఒకటికాని గోడ ఉన్న ప్రతిఒక్కరికీ కార్డు ఇచ్చేయమని సిఫార్సు చేసేవారు ఉద్యోగులు అయితే ఈ సర్వేలో తీవ్ర దర్యాప్తు చేయడంవల్ల కార్డులు మార్పులేకుండా వుండిపోయాయన్న ఆరోపణవుంది. ఎమ్మార్వో కార్యాలయాలలో వారికుండే పరిచయాలు, వీలువుండని సందర్భంలో ఉపయోగపడతాయి.

గ్రామాలలో రాజకీయ వత్తిడిని పెంచుకోవాలని రవరవపడే చోటా నాయకులకు ఇదొక అవకాశంగా పరిణమిస్తున్నది. తమ్ము సదుపాయం తీరకపోతుంటే దీనిద్వారా తెలుసుకుందాం అన్నట్టు వారి తరపున ఏపార్టీ వారికి సిద్ధంగా వున్నారు.

ఓబులరెడ్డి వివాహం—పెద్ద పొరపాటు

ఇదే సంచికలోని రెండవపేజీలో ప్రచురితమైన నిపో పలోడేర శ్రీ ఓబులరెడ్డి గారి కుమార్తె వివాహం వార్తలో పెద్ద పొరపాటు దొర్లింది. పెండ్లికుమారుని తండ్రి జస్టిస్ వెంకటాద్రిరెడ్డి అని వ్రాశాము, అది తప్పు. అబ్బాయితండ్రి, హైదరాబాదుకుచెందిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఇ. వి. రామిరెడ్డి.

జరిగిన పొరపాటు చాలా తీవ్రమైనది; క్షమించమని అడగడానికి కూడా మాకు ముఖం చెల్లడంలేదు. ఈ పొరపాటు, తొందరపాటువల్ల కలిగే అసౌకర్యానికి శ్రీ ఓబులరెడ్డిగారిని, అటు పాఠకులను మా క్షమాపణ అర్థిస్తున్నాము.

పత్రికల్లోంకూడా చాలా మూర్ఖంగా వ్యవహరిస్తోంది ఇటువంటి భారం పడినప్పుడు మొత్తం పథకాన్నే రద్దుచేసి పారేస్తే ఏ పేచీ వుండదు. దాన్ని రద్దుచేస్తే రాజకీయంగా ప్రమాదమన్న వాదన అర్థరహితమైనది. పక్క బిగువున పథకం కొనసాగించిన ఎన్. టి. రామారావును ప్రజలేమీ క్షమించలేదుకదా! పైగా అసలు రద్దుకంటే సగంమందికి వుంచి, సగం మందికి ఊడబెరికితే చాల్సే ప్రమాదమే ఎక్కువ. ఉన్నవాడిని చూసి లేనివాడికి కడుపు మండుతూంటుంది.

రత్నంకు ర్యాంకులు

నెల్లూరులో కోచింగ్ సెంటర్ల వ్యాపారానికి నాంది పల్కిన శ్రీ కె. వి. రత్నం, రెసిడెన్షియల్ కాలేజి విషయంలోనూ తన ప్రత్యేకతను రుజువు చేసుకున్నారు. మొన్నటి ఇంటర్ పరీక్షలలో ఆయన కాలేజికి రెండు స్టేట్ ర్యాంకులు వచ్చాయి. ఎం. బసవరాజు అనే విద్యార్థి స్టేట్‌లో థర్డ్‌క్లాస్ సాధిస్తే; వి. సతీష్‌చంద్ర అనే మరొక విద్యార్థి రాష్ట్రానికంతటికీ ఐదవ వాడుగా పాసైనారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన రత్నం గారికి మా శుభాభినందనలు.

సెవన్త్‌క్లాస్ ఫలితాలు

జిల్లాలో ఈ ఏడాది 68.7 శాతంమంది ఏడవతరగతిలో ఉత్తీర్ణులయ్యారు. 22,758 మందికిగాను 15,685 మంది పాసైనారట. కలువాయ జిల్లాపరిషత్ విద్యార్థి ఎస్. శివాజీ 454 మార్కులతో జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధించారు. వెంకటగిరి సెయింటు ఫ్రాన్సిస్ కాన్వెంటు విద్యార్థి సి. వి. ఎస్. కుమార్ (445), తుమ్మలపెంట రెసిడెన్షియల్ స్కూలు విద్యార్థిని గువ్వల శైలజ (440) ద్వితీయ, తృతీయస్థానాలు పొందారు.

ఇంటర్ ఫలితాలు

సీనియర్ ఇంటర్ ఫలితాలు కాలేజీల నుండి అందినంతవరకూ దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్లలోనివి ఫస్ట్ క్లాసులు.

పేరు	హాజరైన వారు	పాసైన వారు	శాతం
నెల్లూరు			
వి ఆర్ ఆర్	314	112 (65)	52
డి కె మహిళ	393	165 (29)	43
కె ఎ సి	475	208	43
వేణుగోపాలస్వామి	440	180 (9)	80
ఇతరచోట్ల			
కోవూరు ప్రభుత్వ	48	41	85

— పిల్లిమర్రి

విద్యానగర్ | 240 | 127 (34) | 53

పేరు	హాజరైన వారు	పాసైన వారు	శాతం
విద్యానగర్	240	127 (34)	53
గూడూరు			
డి ఆర్ డబ్ల్యు	168	77 (17)	46
వింజమూరు	149	89 (14)	66
కోట	55	16	29

10 తరగతి ఫలితాలు

10 వ తరగతి ఫలితాలు ఇ తవరకూ అందినవి దిగువ ఇస్తున్నాము. కొన్ని స్కూళ్ళు పెర్సెంటేజీ మాత్రమే ప్రచురిస్తాము. బ్రాకెట్లలోనివి ఫస్ట్ క్లాసులు.

	హాజరైన వారు	పాసైన వారు	శాతం
నెల్లూరు			
సెంట్ జోసఫ్			
ఇంగ్లీషు	95	92 (76)	97
బి ఎస్ ఆర్ ఎం	83	47 (32)	57
ఎ. సి. నగర్	146	78 (51)	53
వి. ఆర్. ఎస్.	270	142 (76)	53
ప్రత్తిపాటిస్కూలు	63	33 (17)	52
సెంట్ పీటర్స్	284	110 (48)	48
జిందానిధి	115	38 (21)	33
ఎ. వి. యం.	106	27 (21)	26
గూడూరు			
జి ప బాలుర	228	156 (70)	70
జి ఎస్ ఆర్ ఎం	88	46 (10)	52
ఇ ఎస్ ఎం	72	36 (14)	50
అయ్యవారిపాలెం	14	2	14
చిల్లకూరు	4	0	0
కావలి			
సెంట్ ఆన్స్	35	32 (19)	97
రాష్ట్రమహిళాసమాజ్	23	19 (3)	90
ఎర్. ఎ. ఆచారి	18	14 (8)	77
విశ్వోదయ-			
బాలికల	97	72 (42)	75
విశ్వోదయ-			
బాలుర	175	112 (58)	64
8 వ వార్డు	45	20 (10)	45
పెంపూరు	73	22 (9)	29
జి. ప బాలుర	279	74 (20)	27
ఎ వి యం	198	27 (8)	11
ఇతరస్కూళ్ళు			
గండిపాలెం జిప	20	20 (9)	100
కోవూరు-			
వివేకానంద	86	86 (21)	100
ఆత్మకూరు(వెస్ట్)	47	43 (25)	91
ఎ ఎస్ పేట	80	60 (16)	75
తలుపూరు	30	21 (8)	70
కోవూరు ప్రభుత్వ	30	15 (5)	50
దాకవోలు	23	15 (10)	66
కలిగిరి	79	40 (4)	52
వరకావూరం	58	27 (6)	47
సోమవరప్పాడు	24	10 (2)	42
గౌరవరం	19	6	32

సి ఐ కి సన్మానం

టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ డి వి ఎస్ మూర్తికి, శ్రీ కృష్ణదేవరాయ యూత్ అసోసియేషన్ తరఫున 13 తేది టౌన్ హాల్‌లో ఘన సన్మానం జరిగింది. రాష్ట్రపతి నుంచి పోలీసు మెడల్ పొందినందుకు, అంగరంగంగా జరిగిన సన్మానం. ఇదే సభలో, కేంద్రప్రభుత్వం నుంచి

—తరువాయి 7 వ పేజీలో

FLATS FOR SALE

Only two flats are available for sale in Manasa Apartments, opp. Sri Kasturidevi Vidyalaya, Nellore with all modern facilities like lift, continuous water supply etc., contact :

SRI RAGHAVA APARTMENTS

PHONE : 98-392

2 డీలక్స్ ప్లాట్లు

(అధునాతన బంగళా)

అమ్మబడును

అనుభవజ్ఞులైన మోహన్ అసోసియేట్స్, ఇంజనీర్స్ మరియు ఆర్కిటెక్ట్‌లచే నిర్మించబడిన

అత్యంత అధునాతనమైన మోడరన్ బంగళా డోర్ నం. 27/613, నిప్పో ఫ్యాక్టరీ ఎదురు, దర్గామిట్ట, నెల్లూరు నందు అమ్మబడును.

నెల్లూరులో పేరుప్రఖ్యాతిగాంచిన మోహన్ అసోసియేట్స్ మోహన్‌రెడ్డి స్వయంగా నిర్మించబడిన 2 డీలక్స్ ఫ్లాట్స్ ఒక్కొక్కటి 1050 చదరపు అడుగుల వైశాల్యము గలిగి 2 బెడ్ రూములు, (అటాచ్డ్ బాత్‌రూములతో) డైనింగ్ రూము, డ్రాయింగ్ రూము, స్టోర్‌రూమ్, కిచెన్ రూమ్ కలిగిన గ్రౌండ్‌ఫ్లోర్ అంత వైశాల్యముగల్గి ఫస్ట్‌ఫ్లోర్, సంపు, మున్సిపల్ ట్యాప్ ఇతర వసతులు వుండి ఒక్కొక్కటి 1050 చదరపు అడుగుల వైశాల్యముగల 2 ఫ్లాట్లు మొత్తంగా లేక విడివిడిగా అమ్మబడును. వెంటనే స్వాధీనము చేయబడును.

వివరములకు :

మోహన్ అసోసియేట్స్

ఆర్కిటెక్ట్స్ అండ్ బిల్డర్స్, 6. సరస్వతినగర్ దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 6130.

1444 'ఎమర్జెన్సీ' వరివిత్తనము

మా వద్ద రెడీగా వున్నది. సంప్రదించండి.



రాజ్యలక్ష్మి రైతు సెంటర్

సస్యరక్షణ మందులు, హైబ్రీడు విత్తనములు, స్ప్రేయర్ల వ్యాపారం

16/1087 బి, ట్రంకురోడ్డు ఫోన్ 5546

(రాయాజీపేట ఎదురుగా) నెల్లూరు-524 001

ప్రొ : ఎస్. రాజశేఖర రెడ్డి

N B K R CAMPUS SCHOOL

(ENGLISH MEDIUM)

Vidyanagar-524 413 Nellore Dt. (A.P.)

